మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి



పొన్నూరురోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నూరిఫాతిమా

- నగరంలో సేవ కార్యక్రమాలు
- హాజరైన మేయర్ కావటి, వైఎస్సార్ సీపీ తూర్పు సమన్వయకర్త నూరిఫాతిమా

గుంటూరు ఎడ్యుకేషన్: పేదల గుండెల్లో కొలువై ఉన్న మహానేత వైఎస్సార్ అందించిన పాలన చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా అన్నారు. సోమవారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి పురస్కరించుకుని నూరిఫాతిమా ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలోని వైస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీజీహెచ్‌లో రోగులకు పండ్లు పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు విద్య, వైద్యం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అమలు పరిచి వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వైఎస్సార్ చిరస్మరణీయులని కొనియాడారు. ఆయన తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో తండ్రి వారసత్వాన్ని కొనసాగించారన్నారు. అనంతరం 23 డివిజన్ పరిధిలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా వైఎస్సార్

గుంటూరు ఎడ్యుకేషన్: మాట తప్పని మడమ తిప్పని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన జనరంజక పరిపాలన ద్వారా తెలుగు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయినట్లు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సంపత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గేదెల రమేష్, కంతేటి శ్యాం శేఖర్, ఖాజా మొహిద్దీన్, పుట్ల రావు, ఫాతిమా, రామిశెట్టి రవి, బాల శౌరి, రాజా సిద్ధార్థ పాల్గొన్నారు.

జిల్లా కోర్టు వద్ద వైఎస్సార్‌కు ఘన నివాళి

నగరంపాలెం: ఉమ్మడి రాష్ట్రంలోని పేద ప్రజలకు విద్య, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిదేనని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సీడీ భగవాన్ అన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలూరు వెంకటరెడ్డి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసు వెంకటరెడ్డి, ప్రభుత్వ మాజీ న్యాయవాది పోకల వెంకటేశ్వర్లు, మాజీ పీపీ కళ్ళం వెంకటరమణారెడ్డి, వాసం సూరిబాబు, షేక్ హబీబ్, కొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, సుదర్శనం క్రాంతికుమార్, కేఎస్‌టి.సింగ్, పచ్చల అనిల్, మొండితోక శ్రీనివాసరావు నివాళులర్పించారు.



క్యాంపు కార్యాలయం వద్ద మహానేత వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్



జిల్లా కోర్టుల వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం..

గుంటూరు ఎడ్యుకేషన్: సోమవారం మహానేత వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా బ్రాడీపేటలోని 32వ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు వి.రత్నప్రసాద్, కన్వీనర్లు వలివేటి వెంకటరమణ నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈదా విజయమ్మ, చుండూరు వెంకటరమణ, చిక్కాల నాగార్జున, పొత్తూరి శ్యామ్, పండ్ల నారాయణ, ఆదిక్ష్మి, పాపయ్య, వాసుదేవ శర్మ, వెంకటరెడ్డి, రెడ్డి కోటేశ్వరరావు, దయాకర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మ బంధువు వైఎస్సార్

గుంటూరు ఎడ్యుకేషన్: ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మ బంధువు వైఎస్సార్ అని పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎం.ఎస్.బాబు, కేవీఎస్ నరసింహారావు పేర్కొన్నారు. సోమవారం పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గుంటూరు రీజియన్ గుంటూరు-1, 2 డిపో కమిటీల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆర్టీసీ ఉద్యోగులు నివాళులర్పించారు.కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వైవీ రావు, ఆర్టీసీ ఉద్యోగులతో పాటు వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు డీఎస్ రావు, పీవీ కృష్ణ, పీడీఎస్ బాబు, ఎన్వీ రెడ్డి, చిన్నసుభానీ, డి. సుబ్బారావు, లక్ష్మయ్య, గుంటూరు-1 డిపో అధ్యక్షుడు కె.రమేష్‌జాన్, గుంటూరు-2 డిపో కార్యదర్శి కేఎస్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఉమామహేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.



మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక సంఘ నాయకులు

రాజకీయాల్లో నూతన ఒరవడి తెచ్చిన పవన్ కళ్యాణ్

ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



గుంటూరు ఎడ్యుకేషన్: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో నూతన ఒరవడి తెచ్చారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎండీ నసీర్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మేకల రవీంద్రబాబు ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్లోని శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో పురస్కారాలను ప్రదానం చేశారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా 20 మంది రైతులకు వేదికపై రెయిన్‌కోట్లు అందజేశారు. అదే విధంగా వివిధ ప్రైవేట్ విద్యా సంస్థలను స్థాపించి 25 ఏళ్లు దాటిన డైరెక్టర్లు, కరస్పాండెంట్లకు విద్యా దాన పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలల డైరెక్టర్లు వి.వెంకటేశ్వరరావు, వంగా శ్రీనివాసరావు, బత్తిన వెంకటరావు, చెరుకూరి శ్రీహరి, మీనా, సాయిబాబు, నాయుడు చక్రనాగ్, కోటేశ్వరరావు, ఎండీ మున్ను, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆహారం పొట్లాల పంపిణీ

నెహ్రూ నగర్: విజయవాడ నగరంలోని ముంపు ప్రభావిత ప్రజలకు గుంటూరు నగరపాలక సంస్థ తరఫున బిస్కెట్స్, పాలు, బ్రెడ్, పులిహోర అందిస్తున్నామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం పాలు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్, బ్రెడ్ ప్యాకెట్స్ అందించామని, సోమవారం కూడా సుమారు 55 వేలు పులిహోర, 31,200 వేల వాటర్ బాటిల్స్, 52 వేలు బిస్కెట్ ప్యాకెట్స్, 23 వందల బ్రెడ్ ప్యాకెట్లు పంపించినట్లు వివరించారు.

వరద బాధితులకు ఆహారం ప్యాకెట్లు

కొరిటెపాడు(గుంటూరు): విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలకు ఐదు వేల ఫుడ్ ప్యాకెట్లను పంపిణీ చేయనున్న ఏపీ టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్, ఏపీ కాటన్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఆహారంతో వాటర్ బాటిళ్లను కూడా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పంపడం జరిగిందని అసోసియేషన్ నాయకులు తెలిపారు.

లక్ష గాజులతో అభిషేక పూజలు

నగరంపాలెం: స్థానిక అరండల్‌పేట శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో శ్రావణ మాస కోటి కుంకుమార్చన మహోత్సవాల్లో భాగంగా సోమవారం అమావాస్య గోపూజ, శ్రీచక్ర మేరుకు విశేష అభిషేకార్చనలు జరిగాయి. అనంతరం అమ్మవార్లకు లక్ష గాజులతో అభిషేక పూజలు నిర్వహించారు. విశేష హారతులు, మంత్రపుష్పం తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

క్లుప్తంగా

ఆక్రమణలు తొలగింపు

నెహ్రూ నగర్: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో డ్రెయిన్లపై ఆక్రమణలను స్పెషల్ యాక్షన్ ప్లాన్ కింద నగర కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం జీటీ రోడ్, శ్రీనివాసరావు తోట ప్రాంతాల్లో డ్రైన్లపై ఆక్రమణలను తొలగించారు. ఏసీపీ అజయ్ కుమార్, టీపీఎస్ సువర్ణ కుమార్ అక్రమ ఆక్రమణ దళంతో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో డ్రెయిన్లపై ఆక్రమణల వలన వ్యర్థాలు అడ్డుపడి వర్షం నీరు రోడ్ల మీదకు, ఇళ్లల్లోకి వెళ్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెహ్రూనగర్: రాష్ట్రంలో భారీ వర్షం వల్ల నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వీరాస్వామి కోరారు. సోమవారం అరండల్‌పేటలోని ఓ ప్రైవేటు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షం వలన వరద ముంపు ప్రాంతాల ప్రజలకు అధికారులు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. బాధిత కుటుంబాలకు 25 కేజీలు బియ్యం, కందిపప్పు నూనె ప్యాకెట్లు, రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేయాలని చెప్పారు. పంట పొలాలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరి అరెస్ట్

యువకులకు సహకరించిన మరో మహిళ కూడా..

నగరంపాలెం: సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలోని విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు యువకులను, వారికి సహకరించిన మహిళను గుంటూరు నగరంపాలెం పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నగరంపాలెం పీఎస్ పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతిగృహంలో తొమ్మిదో తరగతి చదివే విద్యార్థినులు ఉంటున్నారు. వసతిగృహంలో ఉంటున్న పిల్లలను చూసేందుకు కొద్ది రోజుల క్రితం తల్లిదండ్రులు వచ్చారు. పిల్లలతో కాసేపు మాట్లాడగా, వారు నలతగా ఉండడాన్ని తల్లిదండ్రులు గుర్తించారు. ఏం జరిగిందనే పిల్లలను ఆరా తీశారు. ఇద్దరు యువకులు వసతిగృహం వద్దకు వచ్చి అసభ్యంగా ప్రవర్తించినట్లు తల్లిదండ్రుల వద్ద వాపోయారు. ఆ ఇద్దరి యువకులకు వసతి గృహం వద్ద కాపలాగా ఉండే వాచ్ ఉమెన్ సహకరిస్తున్నట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా కోపోద్రిక్తులై వెంటనే నగరంపాలెం పీఎస్‌కు చేరుకుని, జరిగిన ఘటనపై పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. పశ్చిమ సబ్ డివిజన్ డీఎస్పీ జయరాంప్రసాద్, నగరంపాలెం పీఎస్ సీఐ మధుసూదనరావు వసతిగృహానికి చేరుకుని విచారించారు. ఈ క్రమంలో వసతిగృహం వార్డెన్ ఫిర్యాదుతో మేడికొండూరుకు చెందిన ఇద్దరు యువకులను, వసతి గృహానికి కాపలాగా ఉండే మహిళను సోమవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

గోల్డ్ అప్రైజర్స్ బ్యాంక్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కొరిటెపాడు(గుంటూరు): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోల్డ్ అప్రైజర్స్ బ్యాంక్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆల్ ఇండియా ఎస్‌బీఐ స్టాఫ్ ఫెడరేషన్, నేషనల్ కాన్ఫిడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక కొత్తపేటలోని ఓ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఎస్‌బీఐ గోల్డ్ అప్రైజర్స్ అసోసియేషన్ ఐదో వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఎస్‌బీఐ గోల్డ్ అప్రైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.కొండలరావు మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కదిరి కంకణాచారి, ఎం.హరికృష్ణాచారి, వై.భార్గవ్, సుధాకర్ రావు, కె.కోటిరెడ్డి, నరేంద్రకుమార్, శ్రీరంగ సాయి పాల్గొన్నారు.

విద్యలో రాణిస్తే ఉన్నత శిఖరాలు



నగరంపాలెం: విద్యా నిధి, దాతల సహకారంతో సమాజానికి సేవలు అందిస్తున్నట్లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థి బత్తుల భానుప్రకాష్‌కు పావులూరి చిన్న సుబ్బారావు, ఆయన మిత్రులు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహకారంతో రూ.54 వేలు విలువచేసే ల్యాప్‌టాప్, రూ.35 వేలు సోమవారం కొరిటెపాడు రామన్నపేటలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థలో అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.సతీష్, డైరెక్టర్లు యు.సాంబశివరావు, శివాజీ, సుధాకర్, సాంబశివరావు, గురవారెడ్డి, అనంత రామారావు, మేనేజర్ సాయికిరణ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి బ్రహ్మారెడ్డి రాజీనామా



నగరంపాలెం: స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్‌పీపీ) పదవికి రాజీనామా చేసినట్లు ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి సోమవారం తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడేళ్ల ఎస్‌పీపీ పదవికి రాజీనామా చేసి, లేఖను ప్రిన్సిపల్ సెక్రటరీ హోంకు పంపించినట్లు చెప్పారు. గతంలో రెండుసార్లు ఎస్‌పీపీ పదవి నిర్వర్తించగా, ప్రస్తుతం రెన్యూవల్ చేశారని అన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు.

ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలి



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్

నెహ్రూ నగర్: ప్రజలు ఇస్తున్న అర్జీలను క్షేత్ర స్థాయిలో అధికారులు నేరుగా పరిశీలించి, అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్జీలు పునరావృతం కాకుండా, నాణ్యమైన పరిష్కారానికి విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సోమవారం ప్రజల నుంచి 41 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, వెంకటలక్ష్మి, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ శ్యాం సుందర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ మధుసూదన్, మేనేజర్ ప్రసాద్, ఉపా సెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే పవన్ కళ్యాణ్ ధ్యేయం



కేక్ కట్ చేస్తున్న తులసి ధర్మచరణ్

కొరిటెపాడు(గుంటూరు): ప్రజా సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధ్యేయమని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. సోమవారం స్థానిక అరండల్ పేట వేద సీడ్స్ కార్యాలయంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్‌తో కలసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని అమరావతి రోడ్‌లోని అన్నదాన సత్రంలో గుళ్లపల్లి కుమార్, కోటగిరి అనిల్, ప్రదీప్ ఆధ్వర్యంలో పవన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం, వృద్ధులకు, చిన్నారులకు పండ్లను పంపిణీ చేసి స్థానికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తులసి ధర్మచరణ్ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఏఎన్‌యూ: పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని ఏఎన్‌యూ ప్రధాన ద్వారం వద్ద కూటమి ఉద్యోగ, విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుంటూరు అర్బన్ బ్యాంకు చైర్మన్ బోనబోయిన శ్రీనివాస యాదవ్ పాల్గొని భారీ కేక్ ను కట్ చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నగరంపాలెం: రక్తదానంతో ప్రాణపాయస్థితిలో ఉన్న క్షతగాత్రుల ప్రాణాలు కాపాడవచ్చునని తూర్పు ఎమ్మెల్యే నసీర్‌అహ్మద్ అన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల గోపీకుమార్, మిరి యాల ప్రసాదరావు ఆధ్వర్యంలో అమరావతి రోడ్డు అన్నదాన సమాజం ఆడిటోరియంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు.

అంతర్ జిల్లాల దొంగ అరెస్ట్



నగరంపాలెం: అంతర్ జిల్లాల దొంగను గుంటూరు సీసీఎస్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. అతడి వద్ద రూ.8 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని గుంటూరు సీసీఎస్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఇటీవల మంగళగిరి రూరల్ పీఎస్ పరిధిలో వరస చోరీలు చోటుచేసుకోగా, బాధితుల ఫిర్యాదులతో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మంగళగిరి యర్రబాలెం డాన్ బాస్కో పాఠశాల సమీపాన సోమవారం అనుమానాస్పదంగా సంచరిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా కొయ్యలగూడెం గౌరవరం గ్రామానికి చెందిన తోట శివకుమార్ అలియాస్ శివభవానీ అదుపులోకి తీసుకుని విచారించారు. నేరం రుజువుకావడంతో అతన్ని అరెస్ట్ చేసి, రూ.8 లక్షల బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఏఎస్పీ (క్రైం) ఎ.శ్రీనివాసరావు నేతృత్వంలో సీసీఎస్ డీఎస్పీ శివాజీరాజు పర్యవేక్షణలో కేసులను త్వరితగతిన ఛేదించిన సీఐ డి.వెంకన్నచౌదరి, మంగళగిరి రూరల్ పీఎస్ ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ షేక్ సుభాని, సీసీఎస్ హెచ్‌సీలు ఎండీ జానీ, కె.ప్రసాద్, ఎండీ.రఫీ, జి.మల్లేశ్వరరావు, ఎండీ.గౌస్ బాషా, పీసీలు ఎండీ షబ్బీర్, సీహెచ్ రవికుమార్‌లను జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు.

బీమా మార్కెట్‌లో తిరుగులేని శక్తిగా ఎల్ఐసీ

కొరిటెపాడు(గుంటూరు): జాతీయకరణ నాటి నుంచి ప్రగతి పథంలో నడుస్తూ గత 68 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగ ఎల్ఐసీ దేశ సేవకు అంకితమై ప్రపంచ స్థాయి సంస్థగా ఎదిగిందని స్థానిక జె.కె.సి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. నాగేశ్వరరావు అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 68వ వ్యవస్థాపక ఉత్సవాల సందర్భంగా అరండల్ పేట 4వ లైన్ ఎల్ఐసీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన వారోత్సవాలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు..కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్(సేల్స్) సుబ్బారావు, పి.వి.రమణ, వి.వి. కె.సురేష్, శ్రీనివాస్, ఎస్.విజయకుమార్, ఎస్.విజయలక్ష్మి, ఆర్.విజయ రాఘవ, పి.శ్రీదేవి, కె.లలిత, శంకర్ పాల్గొన్నారు.

సీతారామయ్య స్కూల్ ఉపాధ్యాయులకు పురస్కారాలు



గుంటూరు ఎడ్యుకేషన్: శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థలు ప్రదానం చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ తెలిపారు. ఆదివారం సాయంత్రం బ్రాడీపేటలోని మాస్టర్‌మైండ్స్ క్యాంపస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ చేతుల మీదుగా సీతారామయ్య పాఠశాల ప్రీ-ప్రైమరీ కో-ఆర్డినేటర్ తిరువూరి శ్రీదేవి, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయిని ఘట్టమనేని రాధామాధవి పురస్కారాలను అందుకున్నారని సోమవారం తెలిపారు. పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులకు విష్ణువర్ధన్‌తో పాటు అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ జంపని పద్మజ, ప్రైమరీ ప్రిన్సిపాల్ కర్లపూడి పార్వతీ దేవి, కో-ఆర్డినేటర్ దుర్గాశ్యామ్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగుల హక్కులు సాధించుకుంటాం

గుంటూరు మెడికల్: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్ ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా ప్రతి ఒక్కరి ఓపీఎస్ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా ఐక్య వేదిక చైర్మన్ చాంద్ బాషా డిమాండ్ చేశారు. సోమవారం ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాంద్ బాషా మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదిరి, నగర శాఖ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, నగర శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ నివాస్ రెడ్డి, రత్తయ్య, లక్ష్మీ నారాయణ, జాన్ పాల్గొన్నారు.

యూపీఎస్‌ను ఉపసంహరించుకోవాలి

గుంటూరు ఎడ్యుకేషన్: పెన్షన్‌కు గ్యారంటీ లేని యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యూపీఎస్)ను ఉపసంరించుకోవాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కె.బసవ లింగారావు డిమాండ్ చేశారు. యూపీఎస్‌కు వ్యతిరేకంగా సోమవారం బ్రాడీపేటలోని గుంటూరు పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా, నాయకులు జి.దాస్, జగదీశ్వరరావు, కె. లాజర్‌బాబు ఉన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

గుంటూరు మెడికల్: అకాల వర్షం కారణంగా జిల్లాలో పంట పొలాలు పూర్తిగా నీటమునిగాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండలంలో సోమవారం ఆయన పర్యటించి అక్కడ రైతులని కలసి వారితో మాట్లాడారు. కాకుమాను మండలం లోని కొండపాటూరు గ్రామం, అప్పాపురం డొంక దగ్గర నల్లమడుగు వాగుకు గండిపడటం వల్ల పంట పొలాలు పూర్తిగా నీటమునిగినట్లు వివరించారు. ఆయన వెంట వై.శ్రీధర్ శర్మ, జిల్లా చరక కుమార్ గౌడ్, హుద్దస్, డి.శ్రీనివాసరావు, డి.అంబేడ్కర్, నక్కా రాంగోపాల్, సజ్జన రావు, రాంబాబు, వీరయ్య పాల్గొన్నారు.

ఖైదీలు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు

నగరంపాలెం: గుంటూరు బ్రాడీపేటలోని జిల్లా కారాగారంలో సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) టి.లీలావతి ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కారాగారం ఆవరణలోని లీగల్ సర్వీసెస్ క్లినిక్‌ను సందర్శించారు. ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం, సూచనలు, ఉచిత న్యాయ సహాయం వెంటనే పొందేందుకు సూచనలు అందించారు. ఖైదీల భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డెప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టం మధుబాబు, జిల్లా జైలు సూపరింటెండెంట్ కె.రఘు పాల్గొన్నారు.